TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 58 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.21.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## ఆడబిడ్డలకు బతుకమ్మ శుభాకాంక్షలు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఈ మేరకు సీఎంఓ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. పూలను పూజిస్తూ ప్రకతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు, ఆడపడుచుల ఔన్నత్యా నికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ కలిసి సంతోషంగా జరుపు కోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ సాముహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమని తెలిపారు. ఎంగిలిపూల నుంచి సద్దుల వరకూ తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ సంబురాలను ఆట పాటలతో అందరూ వైభవంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనీ, అందరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని గౌరమ్మను సీఎం ప్రార్థించారు.

తెలంగాణ సంస్కృతికి చిహ్నం.. అస్తిత్వానికి ప్రతిరూపం : డిప్యూటీ సీఎం భట్టి

తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ చిహ్నామనీ, అస్తిత్వానికి ప్రతిరూపమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఆటపాటలతో, ఆనందోత్సాహాల మధ్య తెలంగాణ ఆడబిడ్డలందరూ బతుకమ్మ పండుగ జరుపుకోవాలని కోరుతూ శు భాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సామూహిక జీవనానికి, ఐకమత్యానికి, సంఘటిత శక్తికి ప్రతీక మన బతుకమ్మ పండుగ నిలుస్తున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో ప్రకృతిమాత బతుకమ్మ వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి బతుకమ్మ నిలువెత్తు నిదర్శనమని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మలో ఉపయోగించే ప్రతి పువ్వుకీ ఔషధ గుణాలుంటా యనీ, తీరొక్క పూలతో ప్రకృతి మాతకు కృతజ్ఞత చాటే పండగ బతుకమ్మ అని కొనియాడారు. ఆడబిడ్డ ల ఆత్మగౌరవ అడ్డా అయిన ఓరుగల్లు గడ్డమీద బతుకమ్మ సంబురాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయనీ, ఆరంభ వేడుకల్లో తనతో పాటు ఇతర మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క పాల్గొం టారని మంత్రి కొండా సురేఖ ప్రకటించారు. మహిళ లకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. చారిత్రక ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, వారసత్వ కట్టడాలు, పర్యాటక ప్రాంతాల్లో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేసిందని ప్రకటించారు.

## ఆత్మగౌరవ ప్రతీక-మన బతుకమ్మ



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: 'బతుకమ్మ పండుగంటేనే తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిమళింపజేసే వేడుక. ఈ నేల మహిళల అస్తిత్వానికి ప్రతీక. తెలంగాణ మహిళల ఐక్యతను, సృజనాత్మకతలను చాటిచెప్పే రంగు రంగుల పూల పండుగ. అందుకే బతుకమ్మ వచ్చిందంటే చాలు తొమ్మిది రోజులపాటు మహిళమంతా సంబురాల్లో మునిగిపోతుంటారు. అటు ప్రకృతిని, ఇటు ఆది పరాశక్తిని కొలిచే అద్భుతమైన పండుగ ఇది. ప్రపంచంలోనే ఇలాంటి అరుదైన, ఘనమైన పూల పండుగ మన వారసత్వ సంపద అని చెప్పేందుకు గర్వంగా ఉంది అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చెప్పారు. రాష్ట్రంలో ఆదివారం నుంచి బతుకమ్మ సంబురాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆమె 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా సంభాషించారు.

నాటి స్వాతంత్ర్యోదమ స్ఫూర్తితో

'బతుకమ్మ పండుగంటే నాకు ఎంత ప్రత్యేకమో అందరికీ తెలిసిందే. తెలంగాణ ఉద్యమంలో ఈ పండుగ కీలక పాత్ర పోషించింది. భారత సాతంత్ర్యో ద్యమ సమయంలో దేశ ప్రజల్లో ఐక్యత తేవడానికి బాలగంగాధర్ తిలక్ గణపతి నవరాత్రి వేడుకలను వేదికగా మలుచుకున్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పండుగను భాగం చేయాలని భావించి, అమలు చేశాం

అందరూ భాగస్వాములే

'బతుకమ్మ పండుగ ప్రత్యేక రాష్ట్ర సాధన ఆకాంక్షలకు వేదికగా మారింది. మహిళలు మాత్రమే కాకుండా%ో%చిన్నా, పెద్ద అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూ బతుకమ్మ పండుగలో భాగస్వాములయ్యా రు. కవులు, కళాకారులు, మీడియా, మేధావులు, చరిత్రకారులు ప్రతి ఒక్కరూ ఆనాటి బతుకమ్మ వేడు కలను తెలంగాణ ఉద్యమానికి వేదికగా మలు చుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పునరుజ్జీవం కోసం జాగృతి ఆధ్వర్యంలో మొదలైన బతుకమ్మ వేడుకలు రాష్ట్ర సాధనకు కీలకంగా మారాయి'

మరుగున పడి.. బయటకొచ్చి

'తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మరుగున పడిన మన సంస్కృతి, సాంప్రదాయాలు కూడా బతుకమ్మ పండుగ ద్వారా వెలుగులోకి వచ్చాయి. బతుకమ్మ ఆడాలంటేనే భయపడే పరిస్థితి నుంచి విదేశాల్లో ఉన్న తెలంగాణ వాళ్లు కూడా గర్వంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించేలా విశ్వవ్యాప్తంగా ఉత్సాహం నిండింది. బతుకమ్మ చరిత్ర, వైభవాన్ని నేటి తరానికి చాటి చెప్పేలా ఎన్నో పాటలు రావటంలో జాగృతి కృషి ఉంది. మన చరిత్రను భవిష్యత్ తరాలకు భద్రంగా అందించే పని చేశాం. ఈ క్రమంలో లక్షల మంది నన్ను వెన్నుతట్టి ప్రోత్సహించారు

చీరెల పంపిణీని కొనసాగించాలి

'ఉద్యమ ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కూడా బతుకమ్మ వైభవాన్ని చాటి చెప్పాం. రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేసీఆర్ బతుకమ్మను రాష్ట్ర పండుగగా ప్రకటించారు. ప్రభుత్వ నిధులతో ఈ పండగను ఘనంగా నిర్వహించుకున్నాం. అంతే కాకుండా బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళ లకు ప్రభుత్వం తరఫున చీరలు అందజేసి ఆడ బిడ్డలుగా గౌరవించారు. ప్రస్తుత రేవంత్ ప్రభుత్వం మహిళల మీద కక్ష గట్టింది. గతేడాది బతుకమ్మ పండుగకు మహిళలకు చీరలు ఇవ్వకుండా వారిని మోసం చేసింది. మహిళల మీద ఏ మాత్రం గౌరవ మున్నా బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలకు చీరలు ఇచ్చే కార్యక్రమాన్ని కొనసాగించాలి'

గతంలో మాదిరి గౌరవించాలి

ఒక్కో మహిళకు ఇందిరమ్మ పేరుతో రెండేసి చీరలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. బతుకమ్మ అంటే ఇక్కడ ప్రజల బతుకుల్లో భాగం.. ఆ పేరుతో కాకుండా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను సంతృప్తి పరిచేలా ఇందిరమ్మ పేరుతో చీరలు పంపిణీ చేయాలనే ప్రయత్నమే తెలంగాణ అస్తిత్వంపై దాడికి పాల్పడటం. ఇప్పటికే తెలంగాణ తల్లి విగ్రహం నుంచి బతుకమ్మను తొలగించారు. క్రమంగా తెలంగాణ అస్తిత్వాన్ని ప్రమాదంలో పడేసే చర్యలు తీసుకుంటున్నారు. ఇది ఎంతమాత్రం మంచిది కాదు. కేసీఆర్ ప్రభుత్వంలో బతుకమ్మ వేడుకలు ఎంత ఘనంగా నిర్వహించారో ఇప్పుడు కూడా అదే విధంగా నిర్వహించటం ద్వారా మహిళలను ప్రభుత్వం గౌరవించాలి' అని చెప్పారు.

## విద్యాశాఖలో జీవో 21 చిచ్చు

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: విద్యాశాఖలో జీవో 21 చిచ్చు రేపుతోంది. ఉన్నత విద్యామండలి–విద్యాశాఖ మధ్య కోల్డ్‌వార్‌కు కారణమవుతోంది. ఎవరి వాదనలు వారు వినిపిస్తున్నారే తప్ప, సమస్య మూలాల్లోకి వెళ్లి పరిష్కారం దిశగా అడుగులు పడట్లేదు. ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ఏ రేవంత్‌రెడ్డి జోక్యంచేసుకుంటే తప్ప ఈ సమస్య పరిష్కారమయ్యేలా కనిపించట్లేదు. ఈ వివాదం వల్ల అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే%ో% విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి సంబంధించిన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ నాలుగో తేదీన విడుదల చేసింది. ఇందులో అకడమిక్, పరిశోధనల పనితీరుకు 50 శాతం వెయిటేజీ మార్కులను ఇవ్వాలని ప్రకటించింది. పీహెచ్‌డీ ఉంటే (యూజీసీ నిబంధనల ప్రకారం) 10 మార్కులుంటాయని పేర్కొంటూ జీవో 21 విడుదల చేశారు. అయితే యూజీసీ మాత్రం 30 మార్కులను ప్రకటించింది. జేఆర్ఎఫ్, నెట్, సెట్ ఉంటే ఏడు మార్కులుంటాయని యూజీసీ ప్రకటించింది.

యూజీసీ/సీఎస్ఐఆర్, జేఆర్ఎఫ్ ఉంటే పది మార్కులు, యూజీసీ నెట్, స్లెట్, సెట్ ఉంటే ఐదు మార్కులుంటాయని 21 జీవోలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఎంఫిల్‌కు సంబంధించి 60 శాతానికి పైగా మార్కులు ఉంటే ఏడు మార్కులు, 55 నుంచి 60 శాతంలోపు ఉంటే ఐదు మార్కుల ను యూజీసీ కేటాయించింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 21 జీవోలో ఎంఫిల్ ఉంటే ఐదు మార్కులుంటాయని ప్రకటించింది. ఇలా కొన్ని అంశాల్లో యూజీసీ నిబంధనలకు, జీవో 21లోని అంశాలకు తేడాలున్నాయి. అయితే రాష్ట్రంలోని 12 ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు సంబంధించి 2,817 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో 757 (26.87 శాతం) మంది ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు మాత్రమే పనిచేస్తున్నారు. 2,060 (73.13 శాతం) పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రొఫెసర్ల ఉద్యోగ విరమణ వయస్సును రాష్ట్ర ప్రభుత్వం 60 నుంచి 65 ఏండ్లకు పెంచింది. దీంతో ఉద్యోగ విరమణ ప్రక్రియ ఆగిపోయింది.

జీవో 21 మారిస్తేనే ఉపయోగం : బాలకిష్టారెడ్డి

ఈనెల 12న ఉన్నత విద్యామండలి కార్యాలయంలో జరిగిన వీసీల సమావేశంలో జీవో 21 సవరించాలని నిర్ణయించామని ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి




తనను కలిసిన విలేకర్లతో చెప్పారు. యూజీసీ నిబంధనలకు అనుగుణంగా లేకుంటే కోర్టును ఎవరైనా ఆశ్రయిస్తే ఆ జీవో నిలవబోదని స్పష్టం చేశారు. తెలిసి కూడా అసిస్టెంట్ ప్రొఫెసర్ అభ్యర్థులను ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఇంకా నోటిఫికేషన్ విడుదల చేయలేదనీ, ప్రక్రియ ప్రారంభం కాలేదని చెప్పారు. జీవో 21 విడుదల చేశాక అనేక మంది ఆ జీవోను మార్చాలంటూ విజ్ఞప్తులు చేశారని తెలిపారు. జీవోను మార్చాలనీ, లేదంటే ప్రభుత్వానికి ఇబ్బందులు వస్తాయని అభిప్రాయ పడ్డారు. ఇప్పటికే టీజీపీఎస్సీ నోటిఫికేషన్లు, పరీక్షల నిర్వహణపై కోర్టుకు వెళ్లడంతో ప్రభుత్వం ఇబ్బందులు పడుతున్నదని చెప్పారు. తెలిసి కూడా జీవో 21 సవరించకుంటే కోర్టు తప్పుపడుతుందనీ, అందువల్ల ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

కోర్టుకు వెళ్తే మా వాదనలు వినిపిస్తాం : యోగితారాణా

విశ్వవిద్యాలయాల వీసీలు, ఎగ్జిక్యూటివ్ కమిటీ (ఈసీ)లు ఆమోదించిన తర్వాతే జీవో 21 ని ప్రభుత్వం విడుదల చేసిందని విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా తనను కలిసిన విలేకర్లతో చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వీసీలు వివరించారని గుర్తు చేశారు. అయితే యూజీసీలో ఉన్న అన్ని నిబంధనలూ పాటించాల్సిన అవసరం లేదనీ, కొన్ని రాష్ట్ర ప్రభుత్వ ఇష్టప్రకారం మార్గదర్శకాలను రూపొందించుకోవచ్చని చెప్పారు. జీవో 21 సవరించాల్సిన అవసరం లేదన్నారు. జీవో 21 ను సవాల్ చేస్తూ కోర్టుకు వెళ్తే ప్రభుత్వం నుంచి తమ వాదనలు వినిపిస్తామని స్పష్టం చేశారు.

## ఆ చెంచు రైతులకు పట్టాలు మంజూరు చేయండి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలోని అనుమాన్ పల్లి పంచాయతీ పరిధిలోని 54 ఎకరాలకు సంబంధించి చెంచు రైతులకు పట్టాలు మంజూరు చేయాలని రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డిని మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మంత్రి సీతక్కను అనుమాన్‌పల్లికి చెందిన చెంచు రైతులు కలిశారు. 27 మంది చెంచు రైతులకు 1988లో అప్పటి ప్రభుత్వం 54 ఎకరాలను కేటాయించిందని గుర్తుచేశారు. ధరణి వల్ల ఆ భూములపై తాము పట్టాలు కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. 30 ఏండ్ల నుంచి సాగు చేసుకుంటున్న భూములు తమవి కాదని వెళ్లగొట్టడం సరిగాదని వాపోయారు. ఆ భూములకు సంబంధించిన పట్టాలను తమకు ఇప్పించాలని చెంచు రైతులు మంత్రి సీతక్కను వేడుకున్నారు. వెంటనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి ఫోన్ చేసి న్యాయం చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

## 23న మేడారానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 23న మేడారంలో పర్యటించనున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించటం ద్వారా అక్కడి అభివృద్ధి పనులపై సమ్మక్క సారలమ్మ పూజారులను సంప్రదించి, వారితో ఆయన సమాలోచనలు చేస్తారు. శనివారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మేడారం అభివృద్ధి ప్రణాళికపై సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మేడారం పర్యటన సందర్భంగా అక్కడి పూజారుల సూచనల మేరకు వారి ఆమోదంతో అభివృద్ధిపై పలు డిజైన్లను విడుదల చేయాలని సీఎం నిర్ణయించారు. జాతర పనులకు సంబంధించి టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. పూజారులు కోరిన విధంగా ప్రస్తుతం ఉన్న ఆలయ ఆవరణను మరింత విస్తరించాలని సూచించారు. గద్దెలను



యథాతథంగా ఉంచి సంప్రదాయాలను తూ.చా.తప్పకుండా గౌరవించాలని ఆదేశించారు. గిరిజన సంప్రదాయం ఉట్టిపడేలా స్వాగత తోరణం డిజైన్లు ఉండాలని దిశా నిర్దేశం చేశారు. ఆలయం పరిసర ప్రాంతాల్లో ఆ ప్రాంత సంప్రదాయ వృక్షాలు ఉ ండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 23న సీఎంతో పాటు పలువురు మంత్రులు, గిరిజన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సంబంధిత అధికారులు మేడారం బయల్దేరి వెళ్లనున్నారు.

## ఎల్‌టీటీఇ ఛీప్ ప్రభాకరన్‌పై విజయ్ ప్రశంసలు

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తమిళగ వెట్రి కజగం (టీవీకే) చీఫ్ విజయ్ శనివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ ఈలం (ఎల్‌టిటిఇ) దివంగత చీఫ్ వేలుపిళ్లై ప్రభాకరన్‌ను ప్రశంసలు కురిపించారు. దేశ ప్రజలు శ్రీలంక తమిళుల గొంతుక కావాలని పిలుపునిచ్చారు.తమిళనాడులో ఎన్నికల ప్రచారంలో భాగంగా, నాగపట్నంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.. ప్రభాకరన్ సమాజానికి "తల్లి లాంటి వారు" అని అన్నారు. శ్రీలంక తమిళుల సమస్య తమిళనాడులో, ముఖ్యంగా నాగపట్నం ప్రాంతంలో భావోద్వేగాలతో కూడి ఉంటుంది. "తమిళ ప్రజలకు శ్రీలంక తమిళులు సోదరులు అని, ఈలం తమిళులు వారు శ్రీలంకలో ఉన్నా లేదా ప్రపంచంలో మరెక్కడైనా ఉన్నా, తమపై మాతృ ప్రేమను చూపించిన నాయకుడిని కోల్పోయిన తర్వాత బాధపడుతున్నారు" అని ప్రభాకరన్ గురించి విజయ్ అన్నారు.

కాగా,రెండు దశాబ్దాల పాటు శ్రీలంకలోని జాఫ్నా ప్రాంతంలో ఎల్టీటీఈ సమాంతర ప్రభుత్వాన్ని నడిపింది.

## జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, సాంఘిక సంక్షేమ, గురుకుల, మోడల్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లతో శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమావేశం నిర్వహించి మొదటి సంవత్సరం అడ్మిషన్లు, యుడైస్, ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం, గత సంవత్సరం ఫలితాల పై సమీక్ష నిర్వహించారు.





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలన అధికారి రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఈ సమావేశం లో dieo గణేష్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ మంచి ఫలితాలను సాధించేందుకు ఆచరణాత్మక ప్రణాళిక బద్ధంగా ,విద్యా బోధన పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మొదటి సంవత్సరం అడ్మిషన్లు, యుడైస్, ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం, గత సంవత్సరం ఫలితాల పై సమీక్ష ,అలాగే 2025-26 విద్యా సంవత్సరం కు గాను మంచి ఫలితాలు సాధించడానికి ప్రణాళిక బద్ధంగా పనిచేయడానికి కార్యోన్ముఖులు కావాలని అన్నారు. సమాజంలోని పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ విద్యా వ్యవస్థను నమ్మి ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించారని, వారి ఆశలను వమ్ము చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు విద్యాబోధన జరగాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రతి కళాశాలలో వారం వారం స్లిప్ టెస్ట్ లు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను గుర్తించి అందుకు అనుగుణంగా విద్య బోధన జరగాలని అన్నారు. ఆ తర్వాత నెలవారి పరీక్షలు, త్రైమాసిక పరీక్షలు, అర్ధ వార్షిక పరీక్షలు, ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల యొక్క ప్రతిభ ను వెలికి తీయాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు విద్యార్థుల ఫేసియల్ రికగ్నిషన్ సిస్టం పూర్తికాని కళాశాలలో ప్రతి ప్రిన్సిపల్ ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని అన్నారు అలాగే విద్యార్థుల యుడైస్, అపార్, పెన్ నంబర్లను పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏవేని సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే జిల్లా ఇంటర్ విద్యా అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని ఆన్నారు. ఈ సందర్భంగా ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి సిద్ధంగా ఉంటామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జాదవ్ గణేష్ కుమార్ తేలిపారు. ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలకు సంబందించిన ప్రిన్సిపల్స్ వారి వారి కాలేజి లో విద్యార్థుల సంఖ్య, గైర్హాజర్, ఎంతమంది అడ్మిషన్ తీసుకున్న వివరాలను అడిగి తెలుసుకొని, విద్యార్థులు కళాశాలలకు రాకపోతే హోమ్ విసిట్ చేయాలనీ, ప్రతీ రోజూ స్టడీ అవర్స్ ABCD గ్రూపు లుగా ఏర్పాటు చేసి ప్రతిభావంతులు గా తీర్చిదిద్దాలని ఆన్నారు.

## జాతీయ రహదారులు, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్టులపై వీడియో కాన్ఫరెన్స్



వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా పాలన అధికారి రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు జాతీయ రహదారులు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్టుల పై సంబంధిత జిల్లాల కలెక్టర్లు , అటవీ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి , ట్రైనీ కలెక్టర్ సలోని, ఆర్డిఓ స్రవంతి నేషనల్ హైవే అధికారి సుభాష్ కలెక్టరేట్ లోని వీడియో సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని భోరజ్ జంక్షన్ వద్ద వెహికల్ అండర్ పాస్ నిర్మాణానికి సంబంధించి సన్నాహక సమావేశం లో అదిలాబాద్ – బేల జాతీయ రహదారి (NH 353B) లో భాగంగా భోరజ్ జంక్షన్ వద్ద నిర్మించనున్న వెహికల్ అండర్ పాస్ అభివృద్ధి పై శనివారం చీఫ్ సెక్రటరి నిర్వహించిన vc లో అండర్ పాస్ నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ, కావలసిన అనుమతుల పై సవివరంగా చర్చించారు. ఈ విషయం పై సోమవారం ముఖ్యమంత్రి NH అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. NHAI ప్రాజెక్టుల అభివృద్ధి, ఇతర అనుబంధ అంశాలపై సమగ్ర చర్చ నిర్వహించి ముఖ్యంగా, ప్రాజెక్టుల వేగవంతమైన అమలుకు అవసరమైన చర్యలపై అధికారులకు ముఖ్య కార్యదర్శి సూచనలు జారీ చేశారు.

## జాతీయ రహదారుల నిర్మాణాలు రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు.




వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో జాతీయ రహదారుల నిర్మాణ పనులు, భూసేకరణ సమస్యలు, పెండింగ్ మ్యుటేషన్, ఫారెస్ట్ క్లియరెన్స్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, నేషనల్ హైవేస్, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్మాణాలతో రవాణా సౌకర్యాల అభివృద్ధితో పాటు వాణిజ్య, పారిశ్రామిక రంగాలు పురోగమిస్తాయని తెలిపారు. రహదారుల నిర్మాణాలు జరుగుతున్నా జిల్లాల్లో భూసేకరణ, మ్యుటేషన్, అటవీ అనుమతుల ప్రక్రియలను వెంటనే పూర్తి చేసి, నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే పూర్తయిన రహదారులతో పాటు, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పరిహారం చెల్లింపులు, మ్యుటేషన్ తదితర అంశాలను వేగవంతం చేయాలన్నారు. ఎటువంటి కారణాలతోనూ రోడ్ల నిర్మాణంలో ఆటంకాలు తలెత్తకూడదని అధికారులను ఆదేశించారు అనంతరం జిల్లాల వారీగా భూసేకరణ స్థితిగతులను ప్రధాన కార్యదర్శి చర్చించారు. భూసేకరణ సమస్యలు, న్యాయపరమైన ఇబ్బందులు, పరిహారం చెల్లింపులు, రికార్డుల అప్‌డేషన్ వంటి అంశాలపై కలెక్టర్లు వివరాలు సమర్పించారు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, డి ఎఫ్ ఓ నాగిని భాను, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ గోపాల కృష్ణ విద్యానికేతన్ లో గాజుల పండగ





ఫ్రెండ్షిప్ గాజులు వేసుకున్న గోపాలకృష్ణ విద్యానికేతన్ మహిళ తల్లులు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 20 మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని గోపాలకృష్ణ విద్యానికేతన్ పాఠశాలలో గాజుల పండుగ నిర్వహించుకున్నారు పిల్లల తల్లులు, టీచర్లు మొదటగా గోరింటాకు పెట్టుకొని,గాజుల వేసుకొని,సంబరాలు చేసుకున్నారు,బతుకమ్మని రెడీ చేసి బతుకమ్మ సంబరాలు చేశారు, పిల్లలతో మమేకమై సంతోషంగా గాజుల పండగ నిర్వహించారు,పాఠశాలలో ఏ పండగ అయినా పిల్లల తల్లిదండ్రులు అందరూ ముందుండి కార్యక్రమాలను ఒక కుటుంబంలా నిర్వహిస్తారని పాఠశాల కరస్పాండెంట్ తెలుకంటి గంగాధర్ అన్నారు,

తిమ్మాపూర్ గ్రామ ప్రజలు ప్రతి కార్యక్రమంలో ముందుండి ఉత్సాహంగా పాల్గొంటారని అన్నారు,కార్యక్రమంలో పాఠశాల పూర్వ ఉపాధ్యాయురాళ్ళు,టీచర్లు,పిల్లల తల్లులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ ఎంపీ డాక్టర్లకు అవగాహ సదస్సు





అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 20: మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ టీ. మోహన్ ఆర్ఎంపీ డాక్టర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బయో వేస్ట్ (ఇంజక్షన్స్, సిరంజేస్ ) మరియు బయో మెడికల్ వేస్ట్ నీ బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా మాత్రమే తీసుకు వెళ్లగలరని కోరడం జరిగినది. అట్టి బయో మెడికల్ వేస్ట్ ని బహిరంగ ప్రదేశంలో వేయడం వలన చెత్త సేకరించే పారిశుద్ధ కార్మికులకు,పట్టణ ప్రజలకు మూగజీవాలకు జరిగే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదనీ,ఇట్టి బయో మెడికల్ వేస్టుని బహిరంగ ప్రదేశాల్లో వేయవద్దని కేవలం ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా మాత్రమే ఇవ్వగలరని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ పట్టణ ఆర్ఎంపీలు పాల్గొనడం జరిగింది.

## రైతు భీమ చెక్కును అందచేసిన కోరుట్ల ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు..



అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 20 కోరుట్ల రూరల్ యూసుఫ్ నగర్ గ్రామానికి చెందిన ఆరె సరిత అనే మహిళా రైతు గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ల సురేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ల ప్రియాంక మృతురాలి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన వ్యవసాయ అధికారులతో మాట్లాడి కేవలం 8 రోజుల్లనే 5 లక్షల రూపాయల చెక్కును మంజూరు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చొప్పరి నారాయణ, ఆరే లక్ష్మి రాజం, చిన్న నర్సయ్య పాల్గొన్నారు.

## గోధూర్ నాలుగవ అంగన్వాడి సెంటర్ లో బతుకమ్మ సంబరాలు



పోషకాహారం గురించి వివరిస్తున్న సూపర్వైజర్



బతుకమ్మలో పాల్గొన్న మహిళలు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 20 ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూరు గ్రామంలో నాలుగవ అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడి సూపర్వైజర్ శోభారాణి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్త ఈశ్వరి తల్లులు పిల్లలు అందరు కలిసి ఘనంగా బతకమ్మ సంబరాలు జరుపుకున్నారు తదనంతరం పోషణ మాసంలో భాగంగా మగవారు అనుబంధ ఆహార తయారీ వంటకాలపై పోటీలు నిర్వహించి ప్రతి ఇంటిలో అందరు కూడా పోషకాలు ఉన్న ఆహారాన్ని బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని

కుటుంబ సభ్యుల అందరికీ అవగాహన కల్పించారు ఇట్టి కార్యక్రమంలో సూపర్వైజర్ తో పాటు తల్లిదండ్రులు అంగన్వాడి కార్యకర్త ఈశ్వరి ఆయమ్మ బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు..



మల్హార్ రావు :అమృత్ తెలంగాణ: బతుకమ్మ సంబరాలు పురస్కరించుకుని మండల కేంద్రమైన తాడిచెర్లలోని రామారావు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు శనివారం నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు తలమానికమన్నారు. బతుకమ్మ సంబరాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆటపాటలను రకరకాల పూలతో పేర్చిన బతుకమ్మలను చూసి ఆనందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడారు. పిల్లలు చదువుతో పాటు, మన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు సెలవుల్లో చెరువులు, కుంటలు, వాగులు, వంకలు, విద్యుత్ వాటికి దూరంగా ఉండేలా తల్లిదండ్రులు తగుజాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

# జందాపూర్ పాఠశాలలో బొబ్బిలి వంశీకృష్ణకు సన్మానం



బొబ్బిలి వంశీకృష్ణను సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ కలెక్టర్ కాన్ఫరెన్స్ లో జరిగిన అదిలాబాద్ ఆరోగ్యం యాంటీ డ్రగ్స్ గురించి అదిలాబాద్ గ్రామీణ జందాపూర్ గ్రామం లోని జందాపూర్ పాఠశాల విద్యార్థి బబ్బిలి వంశీకృష్ణ వివరించడం జరిగింది సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ స్కూల్లో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాద్యాయులు ఘనంగా సన్మానించడం జరిగింది ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థిని ఆదర్శంగా తీసుకోవాలని మిగతా విద్యార్థులకు సూచించారు కార్యక్రమాలలో గ్రామస్తులు పాల్గొన్నారు

# బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ నీ కలిసిన బసవేశ్వర్ సమాజ్ సభ్యులు



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : గుడిహత్నూర్ మండలంలోని కొల్హారి గ్రామస్తులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొల్హారి గ్రామంలో బసవరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో తిరుమల్ గౌడ్, రాము, జంగు తదితరులు పాల్గొన్నారు

# బోథ్ నియోజకవర్గంలో ఆసుపత్రుల అభివృద్ధికి కృషి చేయండి

## మంత్రి గారితో నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్


### మంత్రి దామోదర రాజానర్సింహ కు వినతి పత్రం అందజేస్తున్న ఆడే గజేందర్



నేరడిగొండ. అమృత్ తెలంగాణ: బోథ్ నియోజకవర్గంలో గల ప్రభుత్వ ఆసుపత్రుల కోసం నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని రాష్ట్ర ఆరోగ్య వైద్యశాఖ మంత్రి దామోదర రాజానర్సింహను శనివారం హైదరాబాద్ లోగల మంత్రి స్వగృహంలో కలిసి వినతి పత్రం అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ తెలిపారు. స్పందించిన మంత్రి త్వరలోనే చర్చించి నియోజకవర్గంలో గల మండలాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులలో కొరతగా ఉన్న వైద్యులను వైద్య సిబ్బందిని నియమించి ఆసుపత్రుల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్యం అందేలా చూడాలని తెలిపారని అన్నారు అయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

# ఆలయ ధ్వంసానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### ముధోల్ శాసనసభ్యులు పవార్ రామరావ్ పటేల్



అమృత్ తెలంగాణ బైంసా న్యూస్ లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాండ్లి గ్రామంలో బీరప్ప ఆలయ శిఖర ధ్వంసానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ డిమాండ్ చేశారు. శనివారం గ్రామానికి వెళ్లి బీరప్ప ఆలయాన్ని పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, దుండగులను తక్షణమే పట్టుకోవాలని కోరారు. ఈ విషయమై అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ తో మాట్లాడడం జరిగిందన్నారు. తక్షణమే దుండగులను పట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట లోకేశ్వరం మండల బిజెపి నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# కండ్లి వీరప్ప టెంపుల్ కి ధ్వంసం చేసిన దుండగులనూ ఎంతటి వారైనా వాళ్ళని శిక్షించ బడుతుంది మాజీ శాసనసభ్యులు భోస్లె నారాయణ్ రావు పాటిల్



అమృత్ తెలంగాణ బైంసా న్యూస్ లోకేశ్వరం మండలం లోని రాయపూర్ కండ్లి లో వీరప్ప టెంపుల్ కి దుండగులు ధ్వంసం చేసిన విషయం తెలిసిన వెంటనే ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ ఏమ్మెల్యే భోస్లె నారాయణ్ రావు పాటిల్ హుటాహుటిన స్థలానికి చేరుకొని పరిశీలించి అక్కడి సమస్యను జిల్లా SP జానకి మేడం మరియు CI గారికి ఫోన్ లో సంబశించి వెంటనే ఆ దుండగులను పట్టుకోవాలి అని సూచించారు మరియు గ్రామస్థులతో శ్రీ నారాయణ్ రావు పాటిల్ గారూ మాట్లాడుతూ ముధోల్ నియోజకవర్గం లో ఇలాంటి గతకానికి పాల్పడిన ఎవరైనా సరే వారికీ తప్ప కుండా శిక్ష విధిస్తాము అని కురుమ సంఘం సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చంద్రే లోకేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి మరియు ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మమ్మద్ షఫీ ముధోల్ ఆత్మ చైర్మన్ గన్ను నర్సారెడ్డి మరియు మాజీ ఎంపీపీ నారాయణ్ రెడ్డి మాజీ సర్పంచ్ బుమన్న సుధీర్ రెడ్డి సేవాదల్ అధ్యక్షులు మరియు గోవింద్ పాటిల్ మరియు కురుమ సంఘం పెద్దలు మరియు నాయకులు మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# స్వచోత్సవ్ స్వచ్ఛత హి సేవ.





అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 20: స్వచ్ఛోత్సవ్ స్వచ్ఛత హీసేవ 2025 సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 2 వరకు కార్యక్రమంలో భాగంగా మెట్పల్లిలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పార్కులు పారిశుద్ధ్య పనులలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పార్కులు గడ్డి చెట్లను కటింగ్ చేస్తూ సర్వ సుందరంగా తీర్చిదిద్దుతామని పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా పరిసరాలను శుభ్రం చేసుకోవాలని మా వీధులు చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటామని పక్క వారికి కూడా తెలియజేస్తానని నా దేశ పరిశుభ్రత మా వంతు సహాయంగా దేశంలో ముందుకు తీసుకెళ్తూ సహాయపడతారని తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని చెత్తను మురికి కాలువల్లో రోడ్లపై గాని వేయకుండా మున్సిపల్ ఆటోలకు అందివ్వాలని కోరినారు. పట్టణ ప్రజలు ఊరి చివర రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్తను పడేసి అపరిశుభ్రం చేయరాదని మన ఊరిని పరిశుభ్రంగా ఉంచాలని ఇందుకు ప్రజలు సహకరించాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్, వన మహోత్సవ సిబ్బంది పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగం వ్యక్తి గతం.. వ్యాపారం వ్యవస్థీకృతం

అశ్వారావుపేట : అమృత్ తెలంగాణ: విద్యార్థి కుడి గా ఉద్యోగం సంపాదిస్తే అది వ్యక్తిగత కుటుంబానికే పరిమితం అని, అదే విద్యాధిక్యత తో ఏదో ఒక వ్యాపార వేత్తగా రాణిస్తే వ్యవస్థీకృతం గా సమాజంలో ఎంతో మందికి ఉపాధి కల్పించే స్థాయిలో ఉంటారని వ్యవసాయ విద్యార్థులను ఉద్దేశించి వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత కుమార్ అన్నారు. స్థానిక వ్యవసాయ కళాశాల లో అసోసియేట్ డీన్ డాక్టర్ జె. హేమంత కుమార్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు వ్యవసాయ డ్రోన్లు, డ్రోన్ పైలెట్ గా ఉద్యోగ అవకాశాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో డ్రోన్ పైలెట్ సాయికిరణ్ విద్యార్థులకు డ్రోన్ ల ఉపయోగాలు,వివిధ రంగాల్లో వాటి వాటి వినియోగం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు డ్రోన్ వలన లాభాల ని విశ్లేషించి భవిష్యత్తులో మంచి రంగాలలో స్థిరపడాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో విద్యార్థులను డ్రోన్ వ్యాపార వేత్తలు గా తయారు చేయడానికి కావలసిన నైపుణ్యాలను కల్పించి కళాశాలలోని పత్తి, వరి ప్రయోగ పంటలలో పిచికారి చేసి విద్యార్థులకు నేరుగా చూపించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ నాగాంజలి, డాక్టర్ నీలిమ, డి.స్రవంతి, డాక్టర్ రవికుమార్,డాక్టర్ జెమీమా పాల్గొని విద్యార్థులకు సూచనలను ఇచ్చారు.

# విద్యావ్యవస్థలో సమూల మార్పులు జరగాలి శాసనసభ సభ్యులు పాయల్ శంకర్




సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ విద్యార్థి దశ ఎంతో విలువైనదని, ఈ సమయాన్ని వృధా చేయకుండా సరైన రీతిలో వినియోగించుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచించారు. శనివారం ఆదిలాబాద్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల – 1లో పీఎం శ్రీ పథకం కింద 2 అదనపు తరగతుల భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యారంగం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తూనే విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వం కు విన్నవించారు. విద్య వ్యవస్థలు చాలా మార్పులు రావాల్సి ఉందని పేర్కొన్నారు. గతంలో కేవలం 35 మార్కులు వచ్చి పాస్ అయితే సరిపోయేదని, కానీ ప్రస్తుతం కాంపిటీషన్ సమాజంలో ఉత్తమ ర్యాంక్ లు వస్తేనే విద్యార్థికి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రాథమిక, ఉన్నత విద్య లో సరైన ప్రామాణికతను అందించాలని, అప్పుడే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయన్నారు. భారతదేశంలోని పురాతన విద్యా వ్యవస్థ పై వివిధ దేశాలు అధ్యయనం చేస్తున్నాయని, అందుకు చదువుల తల్లి సరస్వతీ దేవి ని ఫోటోలు పెట్టి పూజించడమే దీనికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సోమయ్య, ప్రిన్సిపల్ నీలాదేవి, ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు ఆకుల ప్రవీణ్.జోగు రవి.విజయ్. కృష్ణ యాదవ్ శ్రీనివాస్ ఓ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభం కానున్న బాసర శరన్నవరాత్రి ఉత్సవాల కొరకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

## మహిళా భక్తుల భద్రత కోసం ప్రత్యేక మహిళ బృందం అయిన శివంగి దళాల ఏర్పాటు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి బాసర శ్రీ జ్ఞానసరస్వతి ఆలయంలో రేపటి నుండి ప్రారంభం కానున్న శరన్నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ ఆదేశానుసారం పోలీసు అధికారులు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్సవాల కాలంలో భక్తులు అధిక సంఖ్యలో రానున్న కారణంగా ట్రాఫిక్ రద్దీ లేకుండా ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించారు. బాసర ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలు, షీ టీమ్స్, క్యూఆర్టి టీమ్స్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ తదితరులను క్రమబద్ధంగా నియమించారు. మహిళా భక్తుల భద్రత కోసం నిర్మల్ జిల్లా మహిళా ప్రత్యేక బృందం అయిన శివంగి దళాలు పనిచేస్తాయి అని తెలియ జేశారు. భక్తులు శాంతి, భద్రత వాతావరణంలో అమ్మవారి దర్శనం చేసుకునేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే భక్తులు పోలీస్ శాఖ సూచనలు పాటిస్తూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ముందస్తు బతుకమ్మ సంబరాలలోపాల్గొన్నకంది శ్రీనివాస రెడ్డి




బతుకమ్మ ఆడుతున్న కంది శ్రీనివాస్ రెడ్డి



అమృత్ తెలంగాణ అదిలాబాద్‌లి న్యూస్ బేల మండల కేంద్రంలో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి పర్యటించారు. మండల కేంద్రంలోని విజ్ఞాన్ స్కూళ్లలో బతుకమ్మ సంబరాలలో ఆయన పాల్గొన్నారు. కంది శ్రీనివాస రెడ్డి విజ్ఞాన్ స్కూల్ ప్రిన్సిపల్ పోట్లే సందీప్, వైస్ ప్రిన్సిపాల్ అమూల్, స్కూల్ ప్రస్సిడెంట్ రాకేష్ కంది శ్రీనివాస రెడ్డి శాలువాతో సత్కరించారు. అనంతరం కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని రాణించాలని హితవు పలికారు. విద్యార్థులతో కలిసి బతుకమ్మ పాటలకు స్టెప్పులు వేసి ఉత్సాహపరిచారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో బేల, జైనథ్ మండలం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శాంతినికేతన్ స్కూలు గోదూరు లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



శాంతినికేతన్ స్కూల్ బతుకమ్మలో కోలాటం ఆడుతున్న మహిళ తల్లులు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 20 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదూరు గ్రామంలోని శాంతినికేతన్ స్కూల్లో ముందస్తు సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు ఇట్టి బతుకమ్మ సంబరాలలో శాంతినికేతన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు అందరు కలిసి బతుకమ్మ సంబరాన్ని ప్రతి ఏటలాగే ఈ సంవత్సరం కూడా ఘనంగా చప్పట్లతో ఆటపాటలతో అందరూ కలసి ఎంతో ఆనందంగా జరుపుకున్నారు శాంతినికేతన్ స్కూల్ టీచర్లు మాట్లాడుతూ మా శాంతినికేతన్ స్కూల్లో ప్రతి పండగ ప్రాముఖ్యత ను వివరిస్తూ పండగ అకేషన్ కు సందర్భంగా అందరినీ మమేకం చేస్తూ ప్రతి పండుగను తల్లిదండ్రులతో కలిసి ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తాము దీనికి శాంతినికేతన్ స్కూల్ ప్రతి తల్లి తండ్రి ఎంతో సహకారాన్ని అందిస్తున్నారు సహకారాన్ని అందించిన తల్లిదండ్రులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు టీచర్స్ పాల్గొన్నారు

# వాగా పూర్ ఉన్నత పాఠశాలలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ జిల్లా మావల మండలంలోని వాగాపూర్ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు జీవశాస్త్ర ఉపాధ్యాయులు చొప్పదండి రమేష్ బాబు పిల్లలకు ఎంతో ఉత్సాహాన్ని కలిగింపజేసి, తన ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. బతుకమ్మ కార్యక్రమం అనంతరం రమేష్ బాబు స్వీట్స్ , కారా తినుబండరాలను అందించారు. తదనంతరం పాఠశాలకు సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 3 తేదీ వరకు దసరా సెలవులు ఉన్న నేపథ్యంలో ,జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పిల్లలు ఎంతో సంతోషంగా సాంప్రదాయ దుస్తులు వేసుకొని రకరకాల పువ్వులను తీసుకొని వచ్చి బతుకమ్మను పేర్చినారు. ఉపాధ్యాయురాలు పార్వతి సహకారంతో పాఠశాల ప్రాంగణంలో రంగవల్లు వేయించారు. మధ్యాహ్నం ఎంతో ఉత్సాహం తో ఉల్లాసంగా బతుకమ్మ పాటలు పాడుకుంటూ పాఠశాల ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించి, బతుకమ్మను తలపై పెట్టుకుని వాగాపూర్ గ్రామ వీధులలో శోభాయాత్ర నిర్వహించి, వాగా పూర్ సమీప చెరువులో బతుకమ్మను సాగనంపారు. ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. జి. హెచ్. ఎం మహేష్ పి నాగేందర్, చొప్పదండి రమేష్ బాబు, దత్తాత్రేయ, ప్రతాప్, ప్రవీణ్, ప్రేమ్ సింగ్, ఖయ్యూం ,రవీందర్, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# నలందలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు




ఆర్మూర్ :అమృత్ తెలంగాణ: మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి లో నలంద పాఠశాల యందు ముందస్తు బతుకమ్మ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మొదట బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకొని వచ్చి బతుకమ్మకు పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బతుకమ్మలను పాఠశాల మైదానంలో ఉంచి ఉపాధ్యాయిని విద్యార్థులు అందరూ కలిసి ఆటపాటలతో బతుకమ్మ నృత్యాలు చేయడం జరిగింది. పాఠశాల యజమాన్యం కరస్పాండెంట్ ప్రసాద్, ప్రిన్సిపాల్ సాగర్ బతుకమ్మ పండుగను తొమ్మిది రోజులు ఎలా జరుపుకుంటారు బతుకమ్మ పేర్లను వాటి ప్రాముఖ్యతని విద్యార్థులకు తెలియపరచడం జరిగింది. తదుపరి బతుకమ్మని ఊరేగింపుగా తీసుకొని చెరువు వద్ద నిమజ్జనం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొని బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు.

# ప్రయివేట్ పాఠశాలలు బతుకమ్మ సంబరాలు



భిక్కనూర్ : అమృత్ తెలంగాణ: పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయం, చైతన్య విద్యానికేతన్ పాఠశాల, విజ్ఞాన్ పాఠశాలలో బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు బతుకమ్మ పండుగ గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మలను చేసి పాఠశాల ఆవరణలో బతుకమ్మ పండగ ఆటపాటలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక చెరువులో బతుకమ్మను వేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు సుధాకర్, శ్రీకాంత్, విజయ భాస్కర్ రెడ్డి, రేణు కుమార్, అశోక్ యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్న నాయకులు

రుద్రంగి : అమృత్ తెలంగాణ: రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ రుద్రంగి మండల బీసీసెల్ అధ్యక్షుడు గండి నారాయణ ఆధ్వర్యంలో శనివారం రుద్రంగి పోలీస్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. సెప్టెంబర్ 17న నిర్వహించిన ప్రజా పాలనా దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ సమయంలో జిల్లా కలెక్టర్ సందిప్ కుమార్ ఝా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను అవమానించడన్నీ తీవ్రంగా ఖండించారు. ప్రోటో కాల్ పాటించకుండా అవమానించిన జిల్లా కలెక్టర్ ను సస్పెండ్ చేసి ఇక్కడి నుండి ట్రాన్స్ఫర్ చేయాలనీ స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జెండా ఆవిష్కరించి జాతీయ గీతం అలాపిస్తున్న సమయంలో జిల్లా కలెక్టర్ సైరాన్ వేసుకొని వచ్చి జాతీయ గీతాన్ని అలాగే ఆది శ్రీనివాస్ ను అవమానించారాని అన్నారు. ఆది శ్రీనివాస్ ఒక బీసీ బిడ్డ అయినందువల్లే జిల్లా కలెక్టర్ అవమానించారాని,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే హొదాలో ఉన్న వ్యక్తి విషయంలో జిల్లా కలెక్టర్ గా తన బాధ్యతలు సక్రమంగా నిర్వహించక ప్రోటో కాల్ ఉల్లాగించడంపై కాంగ్రెస్ నాయకులు కలెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తు,జిల్లా కలెక్టర్ ను వెంటనే సస్పెండ్ చేయాలనీ రాష్ట్ర ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఈ




కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి,మాజీ జడ్పీటీసీ గట్ల మినయ్య, నాయకులు ఎర్రం గంగ నర్సయ్య,ఆలయ చైర్మన్ కొమిరె శంకర్,నాయకులు తర్రె మనోహర్,ఇప్ప మహేష్,దువ్వకా గంగాధర్,అట్టపెల్లి మల్లేశం,గండి అశోక్,రత్నం, కుమార్,నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు

# జ్యోతి పూర్వాజ్.. సింపుల్ గానే హీటెక్కించేసింది



ఇన్‌స్టాగ్రామ్‌లో యాక్టివ్‌గా ఉండే నటీమణుల్లో జ్యోతి పూర్వాజ్ ఒకరు. నటిగా మాత్రమే కాకుండా, సోషల్ మీడియాలో గ్లామర్ ఫొటోషూట్లతో అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది ఇన్‌స్టాగ్రామ్‌లో యాక్టివ్‌గా ఉండే నటీమణుల్లో జ్యోతి పూర్వాజ్ ఒకరు. నటిగా మాత్రమే కాకుండా, సోషల్ మీడియాలో గ్లామర్ ఫొటోషూట్లతో అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఆమె తాజా ఫోటోలు ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. రెస్టారెంట్‌లో కాఫీ లేదా వాటర్ గ్లాస్‌తో ముస్తాబైన ఈ ఫోటోషూట్ చాలా స్టైలిష్ గా, ఫ్రెష్ గా కనిపిస్తోంది. ఈ ఫోటోలలో జ్యోతి మరీ అందంగా మెరిసిపోయింది. రెడ్ నెక్ టాప్, ఓపెన్ హెయిర్ స్టైల్, లైట్ మేకప్‌లో ఆమె లుక్ చాలా ఆకట్టుకుంటోంది. మెగాస్టార్ చుట్టూ హనుమంతుల సందడి కళ్లలో వున్న సాఫ్ట్ ఎక్స్‌ప్రెషన్స్, స్మైలింగ్ ఆమె సౌందర్యాన్ని మరింత మెరిపించాయి. ముఖ్యంగా ఆమె నాచురల్ బ్యూటీకి సోషల్ మీడియా యూజర్లు ఫిదా అవుతున్నారు. ఇటీవల జ్యోతి పూర్వాజ్ కొన్ని టీవీ షోస్, యూట్యూబ్ ఇంటర్వ్యూల ద్వారా పాపులర్ అయింది. ఇప్పటికే కొన్ని చిత్రాల్లో సపోర్టింగ్ రోల్స్ చేసిందామె. అయితే మోడలింగ్, గ్లామర్ ఫొటోషూట్ల ద్వారా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఇప్పుడు ఆమె వెబ్ సిరీస్‌లు, ఓటీటీ ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో జ్యోతి పూర్వాజ్ కి ఫాలోయింగ్ భారీగానే ఉంది. ప్రతి ఫోటోపోస్ట్‌కు వేలల్లో లైక్స్, వందలలో కామెంట్స్ వస్తుండటంతో ఆమె క్రేజ్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. తన అందాన్ని బోల్డ్‌గా, కాన్ఫిడెంట్‌గా ప్రెజెంట్ చేస్తూ ఫ్యాషన్ ప్రపంచంలో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. ఈ లేటెస్ట్ ఫోటోలు చూస్తుంటే.. ఆమె కెరీర్ కొత్త దిశలో సాగుతుందని, మరిన్ని అవకాశాలు ఆమె కోసం ఎదురుచూస్తున్నాయన్న నమ్మకాన్ని కలిగిస్తున్నాయి. సింపుల్ కానీ స్టైలిష్ లుక్స్‌లో కనిపిస్తున్న జ్యోతి, నటనతో పాటు గ్లామర్ ఆటిట్యూడ్ తో కూడా అలరిస్తోంది. త్వరలోనే ఓటీటీలు లేదా మ్యూజిక్ వీడియోల ద్వారా మరింతగా ప్రేక్షకుల మన్ననలు పొందే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

# ఇస్మార్ట్ బ్యూటీకి ఈసారైనా హిట్ దక్కేనా?

మోడలింగ్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన కావ్య థాపర్ ఆ తర్వాత హీరోయిన్ గా మారిన సంగతి తెలిసిందే. మోడలింగ్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన కావ్య థాపర్ ఆ తర్వాత హీరోయిన్ గా మారిన సంగతి తెలిసిందే. తెలుగులో అమ్మడు చేసిన మొదటి సినిమా ఈ మాయ పేరేమిటో. కానీ ఆ మూవీ ఆశించిన స్థాయిలో ఆడియన్స్ ను ఆకట్టుకోలేకపోయింది. కావ్య ఇండస్ట్రీలోకి వచ్చి ఇప్పటికే ఏడేళ్లు అవుతుంది. కానీ స్టార్‌డమ్ ను మాత్రం సొంతం చేసుకోలేకపోయింది. ఈ మాయ పేరేమిటో తర్వాత ఏక్ మినీ కథ సినిమా చేసి ఆ సినిమాను నేరుగా ఓటీటీలో రిలీజ్ చేసి మంచి హిట్ అందుకుంది. ఏక్ మినీ కథ తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకుల్ని మెప్పిస్తున్న కావ్య తెలుగుతో పాటూ తమిళంలో కూడా సినిమాలు చేస్తూ వస్తోంది. అయితే అన్ని భాషల్లో సినిమాలు చేస్తున్నప్పటికీ కావ్యకి పెద్దగా కలిసి వచ్చింది మాత్రం ఏం లేదు. దీంతో టాలీవుడ్‌నే నమ్ముకుని కావ్య సినిమాలు చేస్తూ వస్తోంది. రెండేళ్ల ముందు వరకు ఏడాదికి ఒక సినిమా చేసుకుంటూ వచ్చిన కావ్య, గతేడాది ఏకంగా నాలుగు సినిమాలు చేసింది. మాస్ మహారాజ రవితేజతో ఈగల్, సందీప్ కిషన్ హీరోగా వచ్చి ఊరు పేరు భైరవకోన, రామ్ పోతినేని తో డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ తో కలిసి విశ్వం సినిమా చేసింది. గతేడాది కావ్య నుంచి వచ్చిన నాలుగు సినిమాల్లో ఊరు పేరు భైరవకోన సినిమా తప్పించి మిగిలినవన్నీ డిజాస్టర్లుగానే నిలిచాయి. ఈ హ్యాట్రిక్




డిజాస్టర్లు కావ్య కెరీర్ పై చాలా ఎఫెక్ట్ చూపించింది. దీంతో అమ్మడికి ఆఫర్లు రాలేదు. ఆఫర్లు రాక కెరీర్లో గ్యాప్ తీసుకున్న కావ్య వెకేషన్ కు వెళ్లి మళ్లీ రీసెంట్ గానే తిరిగొచ్చింది. వెకేషన్ నుంచి వచ్చిన కావ్య ఇప్పుడు తిరిగి సినిమాలపై ఫోకస్ చేసింది. ఈ నేపథ్యంలోనే కావ్య ఓ సినిమాకు కమిటైనట్టు టాక్ వినిపిస్తుంది. ధమాకా డైరెక్టర్ త్రినాథరావు నక్కిన చేయనున్న అప్‌కమింగ్ ప్రాజెక్టులో హీరోయిన్ గా కావ్య ఎంపికైనట్టు ఫిల్మ్ నగర్ లో టాక్ వినిపిస్తోంది.

# పింక్ అందాల బాస్ పార్టీ బ్యూటీ

ఈ అమ్మడు మోడల్ గా కెరీర్ ను ఆరంభించి ఎన్నో సినిమాల్లో మరియు కమర్షియల్స్ లో నటించి మెప్పించింది. మెగాస్టార్ చిరంజీవితో వాల్తేరు వీరయ్య సినిమాలో ఐటెం సాంగ్ చేయడంతో పాటు పలు సినిమాల్లో ఐటం సాంగ్స్ చేయడం ద్వారా సౌత్ ప్రేక్షకులకు సుపరిచితం అయిన బాలీవుడ్ ముద్దుగుమ్మ ఊర్వశి రౌతేలా. ఈ అమ్మడు మోడల్ గా కెరీర్ ను ఆరంభించి ఎన్నో సినిమాల్లో మరియు కమర్షియల్స్ లో నటించి మెప్పించింది.






# చీరలో అయేషా అందం..



ఈ స్టిల్ మామూలుగా లేదు ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తోన్న పేరు అయేషా ఖాన్. ఒక్క ఐటెం సాంగ్ తో టాలీవుడ్ లో విపరీతమైన క్రేజ్ ని ఈ బ్యూటీ సొంతం చేసుకుంది. మోడల్ గా, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యూన్సర్ గా కెరియర్ స్టార్ట్ చేసిన అయేషా ఖాన్ హిందీలో ఓ ఆల్బం సాంగ్ లో నటించింది. ముఖచిత్రం మూవీతో టాలీవుడ్ లోకి హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఈ పాత్రకి మంచి గుర్తింపు వచ్చింది. విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీలో ఐటెం సాంగ్ తో ఒక్కసారిగా అయేషా ఖాన్ అందరి కళ్ళు తనవైపు తిరిగేలా చేసుకుంది. ఆ సాంగ్ లో ప్రస్తుతం సోషల్ లో విపరీతంగా ట్రెండింగ్ అవుతోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com